www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME



పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు



తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 159 | శనివారం | 05, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## వక్ఫ్ తరవాత క్రిస్టియన్లు టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టిగా ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్

2 లో..

## హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషనర్ల ఎంపిక!

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక భేటీ
- విపక్ష నేత కేసీఆర్ గైర్హాజరు



హైదరాబాద్,ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య): హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషనర్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. మిగతా 2లో..



## టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడుకు బండి సంజయ్ లేఖ


కరీంనగర్, ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి మిగతా 2లో..

## ఫేక్ వీడియోలు
# ఏఐ కృత్రిమ సృష్టి



- గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం
- కావాలనే ఫేక్ వీడియోల సృష్టి
- అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
- ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు
- హెచ్‌సియు ఆందోళనలో ఏఐ కీలక పాత్ర?
- కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన ఫేక్ వీడియోల వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు
- అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ ఆందోళన

హైదరాబాద్,ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ



అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు మిగతా 2లో..




మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి.హనుమంత రావు

## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- జపాన్‌లో వారం రోజుల పర్యటన
- 15 నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

హైదరాబాద్,ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు మిగతా 2లో..



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

- మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ,ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం మిగతా 2లో..



## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు

భద్రాచలం,ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): ఈ నెల 6న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో మిగతా 2లో..

## అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్5 (వార్త వేదిక సూర్య): తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని




కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు మిగతా 2లో..









www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ నిర్మూలించాలి

**డివైఎఫ్ఐ జిల్లా వ్యాప్త సమరభేరి సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి**

**పోస్టర్ విడుదల చేసిన చౌటుప్పల్ ఏసిపి పట్నోళ్ల మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్**

చౌటుప్పల్, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య): ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి సిఐ మన్మధ కుమార్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ వ్యామోహాలకు బానిసలై జీవితాలను బలి చేసుకుంటున్నారని అన్నారు. యువత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయంలో రకరకాల పేడ ధోరణలతో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ సమయంలో డివైఎఫ్ఐ యువజన సంఘం గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని సైకిల్ యాత్ర నిర్వహించడం యువతను చైతన్యపరిచేందుకు ఉపయోగపడుతుందని ఈనెల 14 న నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ప్రారంభమై 20వ తేదీన రామన్నపేటలో ముగుస్తుందని అన్నారు. డివైఎఫ్ఐ సమర బేరి సైకిల్ యాత్ర కార్యక్రమానికి పోలీస్ వ్యవస్థ కూడా సహకరిస్తుందని అన్నారు. గంజాయి డ్రగ్స్ను నిర్మూలించేందుకు అందరు సహకరించాలనిఎక్కడైనా ప్రోత్సహిస్తే కఠినమైన చట్టాలు అమలు చేస్తామని అన్నారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మండల అధ్యక్షులు బోధస్ నరేష్, ఏఎస్ఐ యాదవ రెడ్డి, నాయకులు గండని లక్ష్మీపతి, నత్తి నరేష్, దాసరి ప్రకాష్, యానాల రాజశేఖర్ రెడ్డి, ఎలక రాజు మహేష్ బొమ్మ కంటి వెంకన్న, మల్కాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని కాంక్షించే వారు
# బీజేపీకి ఓటేయ్యండి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పు కొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు. శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదితీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మాన వులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఫేక్ వీడియోలు ఏఐ కృత్రిమ సృష్టి

(మొదటి పేజీ తరువాయి)

జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను



సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్వేర్, సాఫ్ట్వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలన్నారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతో పాటు- జపాన్లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# వక్ఫ్ తరవాత క్రిస్టియన్లు టార్గెట్

- **కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను**
- **సమిష్టిగా ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5(వార్త వేదిక సూర్య): వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు.

అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.




# 86 మంది మావోల లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం,(వార్త వేదిక సూర్య): కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు వచ్చిన అంద రికీ పోలీసుల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ప్రజల్లోకి వస్తే తమ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామ ని మల్టీజోన్ 1 ఐజిపి రాజశేఖర్రెడ్డి తెలిపారు. శనివారం భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రాపురం లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీసులు, 181 బెటాలియన్, 141 బెటాలియన్, సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యం గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితంగడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న 86 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారని చెప్పారు. వీరిలో ఏరియా కమిటీ మెంబర్లు 4, పార్టీ కమిటీ మెంబర్ ఓఎస్ ఆర్పిసి 8, ఆర్పిసి మిలీషియా 27, ఆర్పిసి డికెఎఎంఎస్ 20, ఆర్పిసి ఎన్ఎం 13, ఆర్పిసి జిఆర్డి 9, మల్టీ జోన్ ఒకరు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని అన్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై పోలీసుల ఎదుట లొంగిపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని హితవు పలికారు. ఈ రెండు జిల్లాల్లో ఈ సంవత్సరం ఇప్పటివరకు 224 మంది లొంగిపోయారని, తెలిపారు.

వారిలో డిసిఎం 2, ఏరియా కమిటీ మెంబర్లు 10, పార్టీ మెంబర్లు25, మిలీషియా మెంబర్లు 74, ఆర్పిసి మెంబర్లు 23, డిఏకెఎంఎస్ మెంబర్లు 41 మంది, సిఎన్ఎం మెంబర్లు 31 మంది, కొరియర్ 1, జిఆర్డి 17 మంది ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి రోహిత్రాజు, ములుగు ఎఎస్పి, సిఆర్పిఎఫ్ కమాండెంట్లు పాల్గొన్నారు.

# చేతగాని పాలన అగాధంలోకి తెలంగాణ!

- **బీఆర్ఎస్కు ఉన్న కమిట్మెంట్ మరే పార్టీకి లేదు**
- **ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం**
- **రజతోత్సవ సభపై ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చ**

గజ్వేల్,ఏప్రిల్5(వార్త వేదిక సూర్య): తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్కు నేతలు వివరించారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషనర్ల ఎంపిక!

(మొదటి పేజీ తరువాయి)

చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్లు అత్యంత కీలకమైన కమిషన్లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## టీటీడీ చైర్మన్ బీఆర్నాయుడుకు
# బండి సంజయ్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183







## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆరంఘర్ చౌరస్తా, బుద్వేల్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహంకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే అన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ ,డివిజన్ స్థాయి నాయకులు సభ్యులు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా స్వాతి బాధ్యతల స్వీకరణ

**మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వాతిని శనివారం రాజేంద్రనగర్ నియో



జకవర్గ శాసనసభ్యులు తొలకంటి ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వాతికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ సర్కిల్ అభివృద్ధికి ఆమె కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు విజయ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య):**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సీతఫలమండి అంబేద్కర్ విగ్రహం వద్ద కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు



లర్పించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబుజీ అని ముద్దుగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి అని ప్రతి ఏటా ఏప్రిల్ 5వ తేదీ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆయన సేవల్ని మరోసారి గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు,అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆమె కొనియాడారు.బాబుజీ’ అని ముద్దుగా పిలువబడే ఆయన జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి అని ఆమె కొనియాడారు.మరియు నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ సబ్బులను కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ అధ్యక్షులు చంద్రశేఖర్,విద్యా సాగర్,ప్రసాద్,చలపతి, భాస్కర్, కరాటే రాజు,సుందర్, శైలెందర్, లలిత,లక్ష్మి మహిళ నాయకురాలు పాల్గొన్నారు

# సేవా భారతి ఆధ్వర్యంలో విజయవంతంగా కెరీర్ గైడెన్స్ క్లాస్

**చదువుతో పాటు, మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేయాలి: చంద్రశేఖర్**

**వారి లక్ష్యాలను సాధించడానికి సరైన మార్గనిర్దేశన ఇవ్వడం ఎంతో అవసరం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవి**

**మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పద్మశాలి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ క్లాస్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అకౌంట్ మేనేజర్, ప్రభుత్వ ఉద్యోగి మరియు అనుభవజ్ఞుడైన చంద్రశేఖర్ ముఖ్యంగా తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. చంద్రశేఖర్ విద్యార్థులకు వివిధ రకాల కెరీర్ అవకాశాలు, చదువు ప్రాముఖ్యత, ప్రభుత్వ ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు ప్రేరణాత్మక ప్రసంగం అందించారు. చంద్రశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ఈ తరగతుల ద్వారా విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన ఇవ్వడం చాలా ముఖ్యం. మనం చదువుతో పాటు, మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేయాలి. ఇది మన విజయానికి కీలకమైన అంశం” అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవి మాట్లాడుతూ, “విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రాధాన్యతను వివరించడమే కాక, వారి లక్ష్యాలను సాధించడానికి సరైన మార్గనిర్దేశన ఇవ్వడం ఎంతో అవసరం. ఈ తరగతులు వారి జీవితాలను మార్చడానికి సహాయపడతాయని



నాకు నమ్మకం ఉంది” అన్నారు.

కిషోరి వికాస్ యోజన ముఖ్య కార్యదర్శి మధుకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ఈ తరగతులు విద్యార్థుల్ని ప్రేరేపించడానికి, వారి కెరీర్‌లో సరైన దారిని చూపించడానికి ఎంతో విలువైనవిగా ఉంటాయి” అని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా చైర్మెన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, “ఈ తరగతులు యువతకు సరైన మార్గదర్శనాన్ని అందించడం, వారు తమ లక్ష్యాలను సాధించడంలో ముందడుగు వేయడానికి సహాయపడతాయి” అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సమన్వయకర్త ఐ. లక్ష్మి, మానవ సేవే మాధవ సేవా డివిజనల్ డైరెక్టర్లు కొంపల్లి జగదీష్, హేమలత, స్వప్న మరియు ఇతర స్థానిక నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంకు ఆహ్వానం



**మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆదర్శ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన ఆదివారం ఉదయం 10:30 నిముషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. కావున, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించి దైవ కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరుచున్నారు. అంతేకాకుండా, కళ్యాణం అనంతరం అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. సాయంత్రం 7 గంటలకు స్వామి వారి పల్లకి సేవ కన్నుల పండుగగా జరుగుతుంది. ప్రతి వీధిలో స్వామి వారి పల్లకి ఊరేగింపు ఉంటుంది. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందగలరని కళ్యాణ మహోత్సవ నిర్వాహకులు వినయ పూర్వకంగా కోరుచున్నారు.



## డీకే అరుణమ్మని కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి



**మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు లోక్‌సభ మరియు రాజ్యసభలో విజయ వంతంగా పాస్ అయిన సందర్భంగా, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా ఉన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణని బీజేపీనాయకుడు బొక్క బాల్ రెడ్డి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ, ఒక పక్క పార్లమెంట్‌లో మహబూబ్ నగర్ సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ, మరోపక్క దేశమంతా పర్యటించి వక్ఫ్ బిల్లు కమిటీలో కీలకపాత్ర వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా నమ్మకాన్ని నిలబెట్టిన నాయకురాలు అరుణమ్మ అని కొనియాడారు.



అరుణ మాట్లాడుతూ, బీజేపీ కార్యకర్తల గౌరవాన్ని ఎల్లప్పుడూ నిలబెడతానని, ప్రధానమంత్రి, హోం మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టే విధంగా తన పనితీరు ఉంటుందని తెలపడం తమకెంతో ఆనందం కలిగించిందని బాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, రవి కుమార్, జయదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బస్తీలో పలు సమస్యలపై ఎమ్మెల్యే పర్యటన

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య):**
ఎల్.బి నగర్ కొత్తపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ బస్తీ నందు పలు సమస్యల మీద ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ వర్షపునీరు పోవడానికి సరిఅయిన ఔట్ లేట్ లేకపోవడంతో వర్షపునీరుతో బస్తి మునిగిపోతుంది అని అన్నారు.అలాగే డ్రైనేజీ వాటర్ మంచినీటి లైన్స్ దగ్గర కలవడం వల్ల మంచినీరు దుర్గంధవాసనగా రావడం జరుగుతుంది అని తెలిపారు.వెంటనే సుధీర్ రెడ్డి సంబంధించిన జీ.హెచ్.ఎం.సీ. అధికారి శ్రీనివాస్‌కి ఫోన్ చేసి అక్కడ జరుగుతున్న సమస్యలు వివరించారు.వెంటనే ఆ ప్రదేశంలో పర్యటించి దానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అనగా ఎన్నికలకు ముందు ఈ కాలనీ గుండా నూతన డ్రైన్స్ ఔట్ లేట్ కోసం దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది అని గుర్తు చేశారు.కానీ పక్కనే ఉన్న ఎన్.టీ.ఆర్.నగర్ కాలనీ వాసులు అభ్యంతరం తెలపగా పట్టి పనులు నిలిచిపోవడం జరిగింది. అనంతరం సబితా ఇంద్రారెడ్డి చే మాట్లాడి డ్రైన్స్ సమస్యలకు తగు



పరిష్కారం చేయాలని కోరడం జరిగింది.ప్రస్తుతం ఈ ప్రదేశం నందు నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయించి, ఔట్ లేట్ పనుల్లో భాగంగా మధ్యలో పెద్ద రాయి అడ్డుగా రావడం జరిగిన నేపథ్యంలో దానిని తొలగించి ఔట్ లేట్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బస్తిలో గల్లీలు చిన్నగా ఉండడంతో జీ.హెచ్.ఎం.సీ.వాహనాలు లోపలికి రాకుండా వీలు లేకుండా ఉందని అన్నారు. అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభించడం



జరుగుతుంది అని తెలిపారు. అనంతరం జీ.హెచ్.ఎం.సీ. అధికారులు వచ్చి సమస్య పరిష్కారం కోసం బస్తి నందు పర్యటించారు.తగు నివేదికను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు మహేష్ రెడ్డి, రాంచందర్, బస్తీవాసులు యాదగిరి, కార్తిక్, రమేష్, నారాయణ, శారదా, ఎల్లమ్మ, నర్సమ్మ, పద్మ, వెంకతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్,ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య):**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్.బి. నగర్ జననేత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఎల్.బి.నగర్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ గారికి ఈ సందర్భంగా నా యొక్క నమస్కారములు. బడుగు బలహీన వర్గాల సంక్షేమనికి అయన కృత నిచ్చాయంతో పనిచేసారు అని తెలిపారు. గొప్ప స్వాతంత్ర్యయోధులు మరియు పరిపాలనదక్షులు అయిన బాబు జగ్జీవన్ రామ్ అందరికి సుపరిచితులు. జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన తరగతుల అభ్యున్నతికి ఆయన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారు అని



అన్నారు.ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు ఆడాల రమేష్, జక్కిడి రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు

**అనంతగిరి జిల్లా సహ సంయోజక్**

**బజరంగ్దళ్ యంగ్ డైనమిక్ యువ నాయకుడు**

**మొయినాబాద్ ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన అనంతగిరి జిల్లా సహ సంయోజక్ బజరంగ్దళ్ యంగ్ డైనమిక్ యువ నాయకుడు వడ్ల రమేష్ చారి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు చిలుకూరు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శాలువా బొకేతో సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు ఆయనను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ దీవించారు జన్మదిన వేడుకలలో చిలుకూరు గ్రామ యువ నాయకులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శంగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 05(వార్తా వేదిక సూర్య):** సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు.

సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. శనివారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో ఆయన 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లా డుతూ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవార్చు కుని పేద వర్గాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. ఎస్సీల రిజర్వేషన్ల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలో. వెనకబడిన వర్గాల నుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రామ్ భారత పార్లమెంట్‌లో నాలు దశాబ్దాలుగా విశిష్ట సేవలందించడంతోపాటు ఉప ప్రధానిగా చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ , మేనేజర్ ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు చేడే చంద్రయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, స్థానిక నాయకులు బయ్యని రాజు, చేతరాసి అంజయ్య ,పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎం.ఆర్.పి.ఎస్. మండల అధ్యక్షుడు కూరేళ్ల శ్రీ రాములు, వివిధ సంఘాల నాయకులు మెంట నగేష్ , పల్లె బిక్షం, బందెల రవి, పోలినేని స్వామి రాయుడు,పోచం బిక్షపతి, బీసు యాదగిరి, వెంకట్ రెడ్డి ,గుండు శ్రీను నేత, కారు పోతుల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక

**ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రం లోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద సమతా వాది భారత మాజీ ఉప ప్రధాని డా,,బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మాదిగ దండోరా (ఎమ్మార్పియస్) ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరంధరుడు అని జీవిత కాలం ఓటమి ఎరుగని ధీరుడు అని నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిష్టర్ గా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు గా 50 ఏండ్ల పార్లమెంటేరియన్ అని 30 ఏండ్ల కేబినెట్ మినిష్టర్ అని ఆయన మినిష్టర్‌గా పని చేసిన కాలంలో అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు గా నిలిచాడని అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ



అని బీజే ఆర్ అంటేనే ఓ చరిత్ర అని అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని ఆమహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ వారి జయంతి శు భాకాంక్షలు తెలియజేస్తున్నాం అని అన్నారు. మహనీయ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో పోరాడుతున్న దండోరా ఉద్యమకారులుగా బాబుజీ గారి ఆశయాల సాధన కోసం ఆచరణలో ముందుకు సాగుతూ శ్రమిస్తామని ప్రకటించడం జరిగింది.

కేంద్రం మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ గారి కి భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రాష్ట్రం కూడా జగ్జీవన్ రామ్ గారికి భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, శ్రీ రామ లింగేశ్వర దేవస్థానం డైరెక్టర్ గట్టు శేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, భూషి చంద్రయ్య మాదిగ,గట్టు శ్రీరాములు మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, ఎమ్మార్పియస్ మండల,పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ,మామిడి అనిల్ మాదిగ,మందుల విజయ్ మాదిగ, సూరారం మహేష్ మాదిగ, భూషి మహేష్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ, ముప్పిడి రాజు మాదిగ,కదిరే పరుశురాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే అందజేత

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** పేదల వైద్య సేవ కోసం సహాయం చేయడం




కోసమే ప్రభుత్వ కర్తవ్య లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామెల్ అన్నారు. శనివారం నాడు తిరుమలగిరి మండలంలోని శు భమస్తు ఫంక్షన్ హాల్ లో మోత్కూరు మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలు వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా సమయంలో ముఖ్యమంత్రి సహా య నిధి ( సీ.ఎం.ఆర్.ఎఫ్) వారికి అండగా నిలుస్తుం దన్నారు. లబ్ధిదారులు చెక్కులు అందుకున్న వారిలో గుండాల విక్రమ్ రెడ్డి 60000 / కందుకూరి దివ్య 48000/ మొ ల్కల వసంత 25000/ దేవమ్మ 24000 /బిసి నరసయ్య 44000 /కే రాజు 60000/ వీరితోపాటు మరో 31 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోని రామచంద్రం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ నాయకులు అన్నెపు నర్సింహ్మా , బయ్యని రాజు ,కోమటి జనార్దన్ ,స్వామిరాయుడు ,శేఖర్ చారి ,మజీద్, వనం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం

**ఆత్మకూర్(యం),ఏప్రిల్05(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉత్సవ పోషకులు తుమ్మల సుజాత నర్సిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాస లక్ష్మా రెడ్డి,దిగోజు నర్సింహా చారి,కొడిత్యాల నరేందర్ గుప్తా,జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్రా రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్,ఏనుగు రాజిరెడ్డి, తుమ్మల మురళీధర్ రెడ్డి, బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ,పంజాల నర్సయ్యగౌడ్ ,కట్టెకోల హన్మంతు గౌడ్,పాశం వినోద వెంకట్ రెడ్డి,నాగం లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య గౌడ్ ,గుండెగాని ఐయిలయ్య గౌడ్,కందడి అనంత రెడ్డి,జక్కా శివారెడ్డి,గజరాజు కాశీనాద్ , పొన్నగాని జహంగీర్ గౌడ్,కీసరి బాల్ రెడ్డి,బూరెడ్డి మల్లారెడ్డి,ఏద్దు వెంకన్న, యాస కిరణ్ రెడ్డి,రంగ శేఖర్,చెర్కు విష్ణు, బూడిది శేఖర్,శిగ శ్రీను,బూడిది వెంకటేష్, జనగాం సోమేశ్, గణేష్ రెడ్డి, నరేష్,వినోద్,హరీష్,పాల్గొన్నారు.








# కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు ను శనివారం ఎర్రవెల్లి క్షేత్రంలో మాజీమంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈనెల 12న శంషాబాద్ (కె ఎల్ సి సి కన్వెన్షన్ హాల్లో)తన కుమార్తె మైత్రి రెడ్డి వివాహానికి హాజరుకావాలని మాదుగుల ప్రభాకర్ రెడ్డి కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది రాపోలు వేణు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షు డిగా రాపోలు వేణు ఎన్నిక కావడం పట్ల పలువురు వ్యాపారులు, లాయర్లు ఉపాధ్యాయులు, బ్యాంక్ అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు .

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన, చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను




పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి , బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్, జూలూరు గ్రామ మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు, నాయకులు నల్ల లక్ష్మణ్, పెద్దల చక్రపాణి, నర్సింగ్ రావు, పోతగళ్ల దానయ్య, కరగల కుమార్, కుక్క స్వామి , ఎడ్ల లింగస్వామి , ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.

# తోటకూరి రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఆలేరు,ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన తోటకూరి రాములు పరమపదించి నందున ఆయన కుటుంబాన్ని గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు సీనియర్



నాయకులు ఏలూరి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతి పట్ల చింతిస్తూ వారి కుటుంబానికి బాసటగా 25 కేజీల బియ్యం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తోటకూరి రాజయ్య , , తోటకూరి శ్రీశైలం, కుమ్మరి సత్తయ్య , తోటకూరి నరసింహ ఈదుల కంటి బక్కయ్య, బోడ పుండరీకం , బోడ భిక్షపతి , బోడ దశరథ , పాల్గొనగా అదేవిధంగా మీసాల ఉప్పలయ్య కుటుంబ సభ్యులను ఏలూరి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఆర్థిక సాయం గా 25 కేజీల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో మీసాల ఉప్పలయ్య, మీసాల దశరథ, మీసాల పరశురాం, మీసాల దినేష్, మీసాల జగదీష్, మీసాల దాసు బోడ రాములు బోడ గోవర్ధన్, గంప రాములు గంప రమేష్ , సీస రాం చందర్ దొంతిసారం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## బాబు జగ్జివన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన బాబు జగ్జివన్ రామ్ సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శనివారం నాడు మోత్కూరులో ఆయన 117 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ అణగారిన వర్గాల కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు భారత ఉప ప్రధానిగా చేసిన బాబు జగ్జివన్ రామ్ పేదల పక్షాన నిలబడిన వ్యక్తులతో ఆయన ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు మాజీ సర్పంచి బయ్యని పిచ్చయ్య, లాధినేని సోమేశ్వర్ తొంట భాస్కర్, సిరిగిరి మస్తాన్, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న రజక వృత్తిదారుల మండల సదస్సు

**రామన్నపేట, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
రజక వృత్తిదారుల సమస్యలపై 8వ తేదీన రామన్నపేటలో జరిగిగే మండల సదస్సును జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య తెలిపారు. శనివారం రామన్నపేట మండల కేంద్రం, ఇతర గ్రామాల్లో తిరిగి కరపత్రం విడుదల చేసి, వారితో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతో రజక వృత్తిదారులు



ఎదుర్కొంటున్న సమయస్యలు ఉపాధి కల్పన మార్గాలు అంశంపై సదస్సు జరుగుతుందని మండల వ్యాప్తంగా రజక వృతిదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కొండూరి శంకర్, జిల్లా కమిటి సభ్యులు పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బోనగిరి శ్రీను, నడిగోటి రమేష్, అక్కెనపల్లి లింగయ్య, పొట్లచెర్వు శంకరయ్య, బొడ్డుపల్లి లింగస్వామి,మంద్ర మల్లేశం, అవనగంటి రవీందర్, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో నిత్య దీపారాదనకై నూనె కాటన్ల అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిత్య దీపారాధనకై రూ.5,116/-



విలువ గల 3 కాటన్ల నూనె ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ భావన రుషి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆలయ చైర్మన్ పున్న రమేష్ సమక్షంలో శుక్రవారం నాడు ఆలయ పూజారి చెన్నోజు వీరాచారికి అందజేశారు. గ్రామానికి చెందిన శివాలయానికి సుమారు 20 వేల రూపాయల విలువగల 9 కాటన్ల నూనెను ఆలయ కమిటీ అధ్యక్షులు వనం సత్తయ్య కు శివాలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో నిత్య దీపారాధన కొరకు ఆలయ పూజారి వనం వెంకటేశం,తాటిపాముల స్వామి సమక్షంలో సుమారు రూ.5700/- విలువ గల మూడు కాటన్ల నూనె ఇడెం రాధ శ్రీనివాస్ అందజేశారు.

## గడ్డగూటి నర్సయ్యకు సీఎం సహాయనిది చెక్కు అందజేత

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపురం గ్రామానికి చెందిన గడ్డ గూటి నర్సయ్య కు ఇటీవల అనారోగ్యం గురై చికిత్స పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా శనివారం నాడు రూ.60000 మంజూరైన చెక్కును బాధితునికి స్థానిక కాంగ్రెస్ నాయకులు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో



జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోని రామ చంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, బయ్యని రాజు, బండారు వెంకట్ రెడ్డి పోతర బోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు

**మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
కుల, రహిత, సమాజకోసం నిరంతరం కృషి చేసిన త్యాగశీలి, గొప్ప రాజకీయ వేత్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జివన్ రామ్ అని యు.టి.ఎఫ్. మండల నాయకులు అన్నారు.శనివారం నాడు ఆయన జయంతి సందర్భంగా స్థానిక యు.టి.ఎఫ్.కార్యాలయంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్.జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ తొర్ర ఉప్పలయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న అన్నారం సత్తయ్య, సీనియర్ నాయకులు యామగాని బుగ్గయ్య, సుబ్రహ్మణ్య శర్మ, సూరోజు భాస్కర్ చారి, దడిపెల్లి శ్రీనివాస్ ఎర్రబెల్లి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బి.ఆర్.ఎస్. ఆధ్వర్యంలో...

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మోత్కూరులో మన విగ్రహానికి టి.ఆర్.ఎస్. ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మండల అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య , స్థానిక నాయకులు కొండ సొంమల్లు, బందెల శ్రీను, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ...

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం నాడు మోత్కూరులో ఆయన విగ్రహానికి మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో ప్రసంగా నాయకులు సుంకిశాల అనిల్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### డిఫెన్స్ వినియోగదారుల హక్కుల ఫోరం ఆధ్వర్యంలో......

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం నాడు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల పోరం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి పరుశరాములు, నాయకులు అన్నం దాసు మచ్చ గిరి మర్రి కమల్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### భా.జ.పా ఆధ్వర్యంలో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం నాడు భా.జ.పా పట్టా శాఖ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో భా.జ.పా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, సజ్జనం మనోహర్, ఎడ్ల రాము, ఉంటే సతీష్ ,అన్నెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి

**రామన్నపేట, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని శనివారం సుభాష్ సెంటర్లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించినారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్ర శేఖర్, మహమ్మద్ నాసర్,కేశవ దాస్ వెంకటేష్, జిల్లా వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్, రాయిని రమేష్, సాల్వేర్ లింగం , మహమ్మద్ అక్రం, గరిక సత్యనారాయణ ,కోట సుధాకర్ ,గురుకుల శివ, పున్న అమర్, కొమ్ము శేఖర్ ,బొడ్డు సాలయ్య ,బొడ్డు శంకరయ్య, మహమ్మద్ మహబూబాబాద్ అలీ , మీర్జా ఖదీర్ బేగ్, మొహమ్మద్ అజార్, చింతల కృష్ణ ,మహమ్మద్ కరీం, గంగా పురం శంకర్, లవణం సాయి ,మహమ్మద్ రిజ్వాన్, సైదాచారి, దుర్యోధన్ బలరాం, కొమ్ము నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అంబేద్కర్, గాంధీ, పూలేల

# ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మోటకొండూరు,ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
అనగారిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో జై బాపు జై భీమ్ జై సంవీదాన్ జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి,జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి లతో కలిసి అంబేద్కర్,జగ్జీవన్ రావు,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించార న్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాం తాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.రైతులు





పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2 వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించినా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు , ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని,ప్రతి ఒక్క కుటుంబానికి 500కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో జై బాపు జై భీమ్, జై సంవీదాన్ జిల్లా ఇంచార్జ సంద్యా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు యెల్ల%శీ%ల సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ లు ఇల్లందుల మల్లేష్ గౌడ్, తండ రంగయ్య,మాజీ జడ్ పి టి సి కోంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు నీలం పద్మ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బోట్ల కవిత,వివిద గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో సన్న బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మోటకొండూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంబించి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు బియ్యం ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని, ధనికులు తినే సన్న బియ్యాన్ని పేదలు తినాలనే ఉదేశ్యం తో తెలంగాణ రాష్ట్ర లో ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.అంతకంటే ముందు అంబేద్కర్ విగ్రహానికి,బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటాలకు



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై బాపు జై భీమ్, జై సంవీదాన్ జిల్లా ఇంచార్జ్ సంద్యా రెడ్డి,కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ లు ఇల్లందుల మల్లేష్ గౌడ్, తండ రంగయ్య,మాజీ జడ్ పి టి సి కోంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు నీలం పద్మ వెంకట స్వామి ,మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బోట్ల కవిత,మాదవి,వివిద గ్రామ శాఖల అధ్యక్షులు,కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజం కోసం పాటుపడిన

# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్

**ఆలేరు,ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య):**
దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా నేత డా,, బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా సంగి నవీన్ కుమార్ దొంతుల సరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరపడం జరిగింది .ఆ మహనీయుడికి పూల మాల వెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో బహదూర్ పేట మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింలు ,బహుదూర్ పేట మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు , మాజీ ఉపసర్పంచ్ వట్టిపల్లి శ్రీనివాస్ , కంటెస్టెడ్ కౌన్సిలర్ ఎగ్గిడి ఆంజనేయులు , జెట్టా బుచ్చయ్య , కుళ్ళ సిద్దులు గ, వట్టిపల్లి రాజు, వస్పరి బాలయ్య , వస్పరి స్వామి, పల్లె మహేష్ ,ఖమ్మంపల్లి శ్రీరాములు , రాయపురం శేఖర్ ,అంకిరెడ్డి కృష్ణ , పరిష నరేష్ ,సంఘీ రంజిత్ , ఊత పవన్ త్యాప ఎల్లెందర్ , చిన్నం సిద్ది మల్లయ్య , చిన్నం వెంకటేష్ మోతే, సారయ్య ఇంకా తదితరులు పాల్గొనడం జరిగింది.








## ఎలికట్టే గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, (వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలం ఎలుకట్టే గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రావు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అంటరాని తనపై పోరాడి విరక్షకుడి అయి నటువంటి దళితుల పట్ల చైతన్యం చేసి సమాజంలో అందరికీ సమానత్వం ఉండాలని పోరాడిన ధీర యోధుడు అని కొనియాడారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఎమ్మార్పీఎస్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ యొక్క సేవలను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి మరువలేనిది. వారు చేసిన సేవలను



ఆశయాలను అతని యొక్క జీవిత చరిత్రను కూడా ప్రజల ముందు ఉంచాలని అదే విధంగా నేటి తరం విద్యార్థులకు తెలియచెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, చరణ్ నరసింహ, చిట్టిబాబు, అర్జున్, కమలమ్మ, దుబ్బ సత్యనారాయణ, రాజు, ఉపేందర్, బీపంగి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య):**
భారత మాజీ ఉప ప్రధాని డా. జగ్జీవన్ రామ్ జయంతి నీ పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ శనివారం నల్లగొండ లోని ఎన్జీ కాలేజీ దగ్గర ఉన్న డా. జగ్జీవన్ రామ్




విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో, సామాజిక న్యాయ ఉద్యమంలో, వ్యవసాయ రంగం పురోగతికి ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. అంటరానితనం నిర్మూలనకు, దళితులు పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. ఆయ నను స్ఫూర్తిగా తీసుకుని నేటి నాయకులు పేదల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల సత్యనారాయణ, నోముల క్రాంతి యాదవ్, బోనగిరి సందీప్ కుమార్, ఎన్ రాజేంద్రప్రసాద్, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):** బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ ఆధ్వర్యంలో ఎన్ .జి. కాలేజీ ఎదురుగ ఉన్న బాబు జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్.వి.యాదవ్ మాట్లాడుతూ వారు అంటరానితనం నిర్ములన కోసం స్వచ్ఛంద సంస్థను స్థాపించి కృషిచేసిన మహా నాయకుడు. వారు సుమారు 40 సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ, రైల్వే శాఖ, రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ మంత్రి గ, ఉప ప్రధానిగా పనిచేసి భారతదేశ అభివృద్ధి కోసం,



బడుగు, బలహీన, దళిత వర్గాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిన మహానాయకుడు అన్నారు. వారి ఆశయాలకనుగుణంగానే తెలుగుదేశం పార్టీ వ్యస్థాపకులు ఎన్ టి రామారావు నుండి చంద్రబాబు నాయుడు కూడా బడుగు బలహీన దళిత వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోళ్ళ ఇస్తారి, భూతం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5.( వార్త వేదిక సూర్య):**
శాంతి భద్రతలతో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక. ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని,తాను కూడా మొదటి సారి 18000 /-రూపాయల



ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని ,రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు .జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5. (వార్తా వేదిక సూర్య):**
యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ , రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. ఈరోజు దేశంలో ఎగుమతులు ఉచ్ఛ స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అని అన్నారు.జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోక సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు .

నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ,దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యంకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దళిత యువతకు అయిన విజ్ఞప్తి చేశారు .జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్ లో ఉన్న లైబ్రరీ పూర్తిగా



శిథిలావస్థలో ఉన్నందున దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ ఎల్ బి సి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామనిమంత్రి వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. గంగ పరివాహక ప్రాంతంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుకు రావడంలో,ఆ ప్రాంతాన్ని వీట్ బౌల్‌గా ఎలా చేయాలో అన్న



విషయమై ఆయన చేసిన అధ్యయనం గొప్పదన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు మర్రి గూడా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దున్న యాదగిరి,బుర్ర సుధాకర్ తదితర దళిత నాయకులు మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కలా ప్రదర్శన ఇచ్చారు.

# ఉపాధ్యాయులు తమ హక్కుల కంటే బాధ్యతలపై ఎక్కువ దృష్టి సారించాలి

### మాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగినది . ఈ జిల్లా కమిటీ సమావేశానికి తాజా మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య సుమారు 8 లక్షల మంది తగ్గిపోయిందని, ఇది చాలా పెద్ద సంఖ్య అని కావున ఉపాధ్యాయులు తమ హక్కుల కంటే ఎక్కువగా బాధ్యతలు పైనే దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని లేనట్లయితే ప్రభుత్వ విద్య క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ విద్య మెరుగుకు ప్రభుత్వం కూడా ఇంకాస్త దృష్టి పెట్టి సమూల మార్పులు చేయాలని నేను ఎమ్మెల్సీగా ఉన్న కాలంలో ప్రభుత్వ విద్య మెరుగుదలకు ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు చాలా సూచనలు చేశానని తెలిపారు. ఇదే కార్యక్రమంలో భారత మాజీ



ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. మరొక ముఖ్యఅతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కొరకు సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా కొని ఆడారు. ఇదే కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన రమాదేవి మరియు శ్రీనివాస్ దంపతుల కుమారుడు దాడి వెంకటరమణ (2వ ర్యాంక్), విజయలక్ష్మి వెంకట్ రెడ్డి దంపతుల కుమారుడు ఎన్ మనోజ్ కుమార్ (11వ ర్యాంక్) మరియు నర్రా కరుణ శేఖర్ రెడ్డి దంపతుల కుమార్తె శ్రీజా రెడ్డి (184వ ర్యాంక్)ల ను అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, కోశాధికారి వాడితే రాజు, కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్రకోశాధికారి ఎడ్ల సైదులు, కుటుంబ సంక్షేమ నిధి బోర్డ్ మెంబర్ రమాదేవి రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, కృష్ణారెడ్డి, యాదగిరి, పగిల్ల సైదులు, కొమార్రాజు సైదులు, వేదశ్రీ, మిట్టపల్లి మురళయ్య, నరసింహమూర్తి, భాను ప్రకాష్, మధుసూదన్, దాసరి ప్రభాకర్, చింతమల్ల వరలక్ష్మి, పగిడిపాటి నరసింహ, గిరి యాదయ్య, ఎర్నాగుల సైదులు, రాగి రాకేష్, గోన శ్రీలత లు పాల్గొనినారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కి నివాళులర్పించిన డా.నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5. (వార్తా వేదిక సూర్య):**
కులరహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, దేశ మాజీ ఉప ప్రధాని 'బాబూజీ' జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నల్గొండ పట్టణంలోని ఎన్ జి కళాశాల దగ్గరలోని వారి విగ్రహానికి బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి పూలమాలలు వేసి మీవాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ భారతావనికి ఎనలేని సేవలు అందించిన మహానేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు.

అంటరానితనాన్ని నిర్మూలించడానికి కృషి చేశారని,దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారన్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో పాల్గొన్నా రన్నారు. మనమంతా ఆ మహానుభావుని అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా ముత్యాల్ రావు ,బిజెపి పట్టణ



అధ్యక్షులు శ్రీ మిర్యాల వెంకన్న ,జిల్లా కౌన్సిల్ సభ్యులు జగ్జీవన్ ,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,దళిత సంఘం నాయకులు గుండ్లపల్లి బంగారయ్య , శివ రామకృష్ణ ,బీజేవైఎం జిల్లా నాయకులు , గుండ్లపల్లి శాంతి స్వరూప్ , మేకల అనిల్ కుమార్ , కర్నాటి శివ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.






## డా. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయాలి

**-రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువ జన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్**

మైలర్‌దేవ్‌పల్లి 05 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని రంగారెడ్డి జిల్లా పద్మ శాలి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ పేర్కొన్నారు. శనివారం డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా రాజేంద్రనగర్ సర్కిల్ ఆయన విగ్రహం పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్ రెడ్డి

**బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి**

ఎల్ బి నగర్, ఏప్రిల్ 05 (వార్త వేదిక సూర్య): భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్



రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లి గ్రామంలో సన్న బియ్యం ప్రారంభించిన భూతరాజు ఆంజనేయులు, కురుపాటి గణేష్

మునుగోడు ఏప్రిల్ 05(వార్త వేదిక సూర్య): చండూర్ మండలం గుండ్రపల్లి గ్రామంలోఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో శనివారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్.సి డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేశారు,



అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామన్నారు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు తెలంగాణ ప్రజల తరపున మునుగోడు నియోజకవర్గ తరపున ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వం ఉప ఎన్నికలు వస్తేనే రేషన్ కార్డులు ఇచ్చారు అన్నారు తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప ఎన్నికల్లో లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామన్నారు.

పింఛన్లు, రేషన్ కార్డులు పేదవారికి ఇల్లు కట్టించే బాధ్యత తనది మా ప్రభుత్వం అన్నారు. అక్రమంగా మద్యం అమ్మిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, ఎలవర్తి శ్రీను,తీగల కృష్ణయ్య,అనుమల్ల యాదయ్య, కురుపాటి చిన్న నాగేష్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు, పి.హెచ్.సి.లలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తాం...

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5.( వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు.

రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ,ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ ఓ సి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ,నార్కెట్పల్లి-అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు . ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని, మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్ట్,







వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు .పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**తరుగు తూకంలో మోసాలను అరికట్టాలి:.**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ షెడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలి:**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

మునుగోడు ఏప్రిల్05(వార్త వేదిక సూర్య): మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో రబి సీజన్ ధాన్యం వచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, తరుగు తూకంలో మోసాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సిహెచ్ లక్ష్మీనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవి సీజన్ ధాన్యం వచ్చిందని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి తరుగు, తూకాలలో మోసాల ఆరికట్టి కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి



హమాలీలకు మంచినీళ్లు నీడ చెట్లు తగిన సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో రవి సీజన్లో వరి ధాన్యం బాగా పండిందని రైతాంగం అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు అక్కడక్కడ ప్రారంభించారని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించి తగిన సౌకర్యాలు కల్పించి తరుగు పేరుతో రెండు కేజీలు, తూకాల్లో మోసం జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతున్నందువల్ల ఇలాంటివి జరగకుండా రైతాంగానికి తగిన న్యాయం జరిగే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో టెంటు వేసి మంచినీళ్లు సౌకర్యం కల్పించి హమాలీలను రైతాంగానికి వడదెబ్బ తగలకుండా ప్రజలనుకాపాడాలని కోరారు.

కొనుగోలు కేంద్రాలలో తూకాల్లో మోసం తరుగు పేరుతో తీయడం లాంటి సంఘటనలు జరుగుతున్నందున అధికారులు మరింత జాగ్రత్తతో వ్యవహరించాలని కోరారు. లేకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, వరికుప్పల ముత్యాలు, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భా.జ.పా. ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 5 (వార్తా వేదిక సూర్య): చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కనకదుర్గ సెంటర్ బాబు జగ్జీవన్ రావు గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ అనంతరం బిజెపి ఎస్సీ మోర్చారు రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త.రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన అతను బాబూజీగా ప్రసిద్ధుడై. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించి 1935లో అంటరాని వారికి



సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్రలి పోషించి,సామాజిక రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపిన యోధుడు,దళితుల అభ్యున్నతికై పని చేస్తూ వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే సాంస్కృతిక ఉద్యమాలు నిర్వహిస్తూ,దేశ చరిత్రలో బాపూజీ గా పిలిపించుకున్న నాయకులు ఇద్దరే అందులో ఒకటి మహాత్మ గాంధీ గారు కాగా మరొకరు బాబు జగ్జీవన్ రామ్ గారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చికెన్ మెట్ల అశోక్. కన్నెబోయిన మహాలింగం. పల్లె వెంకన్న గౌడ్.జయారపు రామకృష్ణ. ఆకుల వెంకన్న. కందాడి చంద్రారెడ్డి.దాసోజు నాగరాజు చారి. తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ జయంతి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య): డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలో ఎన్జీ కాలేజీ వద్ద ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 1946లో జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఏర్పడిన తాత్కాలిక మంత్రివర్గంలో అతి చిన్న వయసు కలిగినటువంటి నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వారు 1931లో బీఎస్సీ కంప్లీట్ చేసి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించినటువంటి గొప్ప నాయకుడు వారు 40 సంవత్సరాలు పార్లమెంట్లో ఉండి కార్మిక శాఖ మంత్రిగా రైల్వే శాఖ మంత్రిగా ఉండి మంత్రి వర్గానికి ఉన్నది ఇచ్చినటువంటి గొప్ప నాయకుడు వారు ఉప ప్రధానిగా ఎదిగినటువంటి నాయకుడు కానీ ప్రధానమంత్రి కి అన్ని



అర్హతలు ఉన్న ఆనాడు అగ్రవర్ణాలు అడ్డుకోవడం జరిగింది అప్పటినుంచి అస్పృశ్యత ఇప్పటివరకు కూడా పోకపోవడం చాలా శోచనీయం వారి ఆశయ సాధన కోసం బహుజనులు మొత్తం ఏకంగా వచ్చిన అవసరం ఎంతైనా ఉంది అని బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ల విజయ్ కుమార్ జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్ జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు యువజన సంఘం పగిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై బిజెపి దరఖాస్తుల సేకరణ

**ప్రజల నుండి వస్తున్న అనూహ్య స్పందనపై అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్**

నారాయణపురం, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని లచ్చమ్మ గూడెం, వాచ్య తండ,పల్లగట్టు తండాలలో ఆయా గ్రామాల భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ గారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి తీసుకున్నటువంటి దరఖాస్తుల సేకరణ కార్యక్రమానికి ప్రజల వైపు నుండి అనూహ్య స్పందన వచ్చి కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు అసమతి వ్యక్తం చేస్తుండడంతో దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు భారతీయ జనతా పార్టీ మీద నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలకు భారతీయ జనతా పార్టీ వెనుకడుగు వేయబోదని దరఖాస్తుల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు జక్కలి ఈశ్వర్ యాదవ్,వాంకుడోత్ హాథిరాం నాయక్,కేలోత్ సంపత్



నాయక్,సాగర్ల లింగయ్య,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,భాస్కర్ నాయక్,సురపల్లి శివాజీ,సంతోష్ నాయక్,చిన్న నాయక్,రాజ్ కుమార్ నాయక్, తరునోజు నవీన్ చారి మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో బా.జ.పా. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మోత్కూరు, ఏప్రిల్ 05 (వార్తా వేదిక సూర్య): రానున్న స్థానిక ఎన్నికల్లో భా.జ.పా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు లు పిలుపునిచ్చారు. శనివారంనాడు మోత్కూరులో భా.జ.పా మున్సిపల్ సన్నాహాక కమిటి సమావేశం పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6న భా.జ.పా ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని బూత్‌లలో భాజపా జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో భా.జ.పా మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, మాజీ రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ దొంతి నరసింహారెడ్డి ఎడ్ల రాము,, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, గుంటి సతీష్, సజ్జనం మనోహర్, నిలిగొండ మత్స్య గిరి, జినుకల దశరథ, తిరు మలేష్, కన్నెబోయిన కృష్ణ, జక్క మోహన్ రెడ్డి, తీగల శ్రీధర్ రెడ్డి, నల్ల పోగుల వెంకన్న, బత్తిని సతీష్, టంగుటూరి వెంకన్న మరాటి విజయలక్ష్మి,, గణేష్, కడమంచి సైదులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.






## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటాచలపతికి సన్మానం

**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణంలోని బంగారిగడ్డ కాలనీకి చెందిన బాల్యం వెంకటా చలపతిని అభినందిస్తూ శనివారం కాలనీవాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ, షాదీ ఖానామాజీ చైర్మన్ ఎజాజ్ పాషా, నాయకులు ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల మున్సిపాలిటీలోని లింగోజిగూడెం 26వ, 27వ బూతులలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణు, ఇటికాల దామోదర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ



జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రామగౌని శంకర్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కిసాన్ మోర్చా మాజీ పట్టణ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, మాన్ కి బాత్ కన్వీనర్ గుండపల్లి వెంకట్ రెడ్డి, ఎర్ర నరసింహ, పర్నే శేఖర్ రెడ్డి, తండు కుమార్, బాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి చందనాభిషేకం

**తుర్కపల్లి, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం శ్రీ ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి చందనాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల



గోపాల శర్మ ,మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గోధుమ కుంట రాములు ,కోన్నే జనార్ధన్, సురేందర్, సింగం వరుణ్, పోతరాజు రాములు, గ్రామ మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అష్టోత్తర కళాశాభిషేకం, పంచామృత అభిషేకం, మన్య సూక్త సహిత సకల దేవత హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు రమా కాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీత రామాంజనేయ



స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు శ్రీరామనవమి పురస్కరించు కొని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 5: 30 నిమిషాలకు శ్రీ సీతారాముల వారికి పంచామృతాభిషేకాలు, మధ్యాహ్నం 12:42 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 1:45 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.





# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
భారత మాజీ ఉప ప్రధాని, పేద వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ లో ఎంఆర్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బొక్క శ్రీనాథ్, మేడి యాదయ్య, బోయ రాము, సుక్క సుదర్శన్, కొరగాని లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో..

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఐఎన్ టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు, ముత్యాల గణేష్ కుమార్, ఐఎన్ టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ల ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు.

జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి బోయ రామ చందర్, యాదాద్రి భువనగిరి ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,చిరు వ్యాపారుల సంఘం సలహాదారులు అలిసేరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం ఆధ్వర్యంలో...

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

జగ్జీవన్ రామ్ అంటరానితనాన్ని నిర్మూలించడానికి దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, బోదాసు నరేష్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, కందాల రవీందర్ రెడ్డి, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ బ్రౌచర్‌ను ఆవిష్కరించిన దర్శకుడు సుకుమార్

**హైదరాబాద్,ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
తుక్కుగుడా ఓ ఆర్ అర్ సమీపంలోని లెమూర్ రోడ్ లో 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ గ్రీస్ వైభవం నుండి ప్రేరణ పొందిన ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ కు సంబంధించిన బ్రౌచర్ ను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని అన్వయా కన్వెన్షన్ లో శుక్రవారం ముఖ్య అతిథులుగా పుష్ప దర్శకుడు సుకుమార్, జాతీయ అవార్డు గ్రహిత డైరెక్టర్ వంశి పైడిపల్లి చేతుల మీద ఆవిష్కరించారు.

బ్రిడ్జ్ గ్రూప్ డైరెక్టర్ ఉజ్వాల్ రావు మాట్లాడుతూ.. "మేము గ్రీస్‌కు చెందిన అసమానమైన అందం, చక్కదనాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలనుకున్నాము. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ యొక్క ప్రతి అంశం, దాని అద్భుతమైన ఎలివేషన్స్, హస్తకళా మాగ్నిఫికేషన్ ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది.

ప్రతి విల్లా మన్నిక, స్థిరత్వం, విలాసంగా ఉండేలా తగుజాగ్రత్తలు నాణ్యమైన ముడిపదార్థాలు, వస్తువులను నిర్మాణంలో వినియోగించినట్లు తెలిపారు. "మేము ఉత్తమమైన, అత్యాధునిక నిర్మాణ పద్ధతులను అనుసరించి పర్యావరణానికి



అనుకూలంగా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ మొదటి రకమైన పోడియం పార్కింగ్ భావనకు మార్గదర్శకత్వం వహిస్తుంది,

ఇది గేటెడ్ కమ్యూనిటిలో పూర్తిగా ట్రాఫిక్ రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామన్నారు. 20 ఎకరాల్లో బ్రిడ్జ్



ఎప్సిలాన్ విల్లాస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో అల్ట్రా-లగ్జరీ జీవితాన్ని గడిపేలా 4 & 5 బిహెచ్కె ఈస్ట్ ఫేసింగ్ విల్లాస్ సుమారు లక్ష ముప్పైతోమ్మిది వేల చదరపు అడుగుల లో ఏర్పాటు చేసిన విల్లాస్ హైదరాబాద్ కి ఇది ఒక గేమ్ చేంజర్ గా అవుతుంది అని తెలిపారు.





# నేడు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, ఏర్పాట్లు పూర్తి

### - వైభవంగా ధ్వజారోహణం

**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవా లయంలో స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా శనివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు, గణపతి పూజ, స్వస్తి, పుణ్యాహ వాచనం, నవగ్రహ మంటపారాధన, ధ్వజా రోహణం కార్యక్రమాలను వేద పండితులచే వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ ఆదివారం ఉదయం శ్రీరామ నవమి సందర్భంగా చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

సుమారు పదివేల మంది భక్తులకు భోజనం సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు దాతల సహకారంతో మంచినీరు, మజ్జిగ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు - సంధ్యా దంపతులు, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి, తూర్పాటి నరసింహ, మోగుదాల రమేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచికంటి భాస్కర్, దాచేపల్లి ప్రకాష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం, బోడిగె బాలకృష్ణ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సామిడి రాఘవ రెడ్డి , ఉడుగు మల్లేష్, కామిశెట్టి శైలజ భాస్కర్, సందగళ్ళ విజయ సతీష్, బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేష్, బడుగు శ్రీరాములు, వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# వర్షా బయోటెక్ కంపెనీ సూపర్వైజర్ సయ్యద్ ఆత్మహత్య

### తన మరణానికి కంపెనీ యాజమాన్యమే కారణమని సూసైడ్ నోట్



**చౌటుప్పల్, ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామ నివాసి షేక్ సయ్యద్ (50) తాను పనిచేసే కంపెనీ యాజమాన్యం వేధింపులను భరించలేక శనివారం తెల్లవారుజామున తాను నివసిస్తున్న ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. మృతుని భార్య షేక్ జాన్బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ కథనం ప్రకారం తుంగతుర్తి మండలం పసునూర్ గ్రామానికి చెందిన సయ్యద్ కుటుంబం బ్రతుకుదెరువు కోసం 20 సంవత్సరాల క్రితం మండలంలోని ఎల్లంబవి గ్రామానికి వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామంలో ఉన్న వర్ష బయోటిక్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. గత మార్చిలో కంపెనీ యాజమాన్యం కార్మికులకు ఇంక్రిమెంట్లు పెంచినప్పుడు సయ్యద్ కు ఇతరులతో పోలిస్తే తక్కువ ఇంక్రిమెంట్ ఇచ్చారు.

20 సంవత్సరాల క్రితం కంపెనీ ప్రారంభమైనప్పటి నుండి తాను ఇక్కడే పనిచేస్తున్నానని, నా తరువాత చేరిన ఉద్యోగులకు ఎక్కువ ఇంక్రిమెంట్లు వచ్చాయని కంపెనీ యజమానిని అడిగినప్పుడు తాము అలాగే ఇస్తాము నీకు నచ్చితే పని చేయలేదు అంటే మానుకోమని చెప్పి అవమాన కరంగా మాట్లాడ డంతో భరించలేక అదే విషయాన్ని తన భార్య జాన్బీ తో చెప్పి చాలా బాధపడ్డాడు 4వ తేదీన సయ్యద్ డ్యూటీ కోసం కంపెనీకి వెల్లి చాలా ఆందోళనతో ఇంటికి తిరిగి కంపెనీ యాజమాన్యం, శేఖర్ అనే వ్యక్తి బెదిరిస్తున్నారని, తనను వెంబడిస్తున్నారని, భయంగా ఉందని, ఇక్కడ ఉండలేమని, మన సొంత ఊరికి వెళ్దామని మన వస్తువులన్నీ ప్యాక్ చేయమని చెప్పి రాత్రి వేరేగదిలో పడుకున్నాడని శనివారం ఉదయం 6 గంటలకు ప్రాంతంలో గది తలుపు తీసి చూసేసరికి నైలాన్ తాడుతో ఉరివేసుకొని మరణించి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన మరణానికి తాను పనిచేసే కంపెనీ యాజమాన్యంతో పాటు శేఖర్ అనే వ్యక్తి కారణమని, ఫోన్ నంబర్లు 9948912544, 9866912574' లెటర్ లో రాసి మరణించినట్లుగా అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. మృతునికి భార్య తో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 05/04/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 55,50,205/-**

**శ్రీ స్వామి వారికి 1240 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 62,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,38,150/- |
| కైంకర్యములు | - | 6,516/- |
| సుప్రభాతం. | - | 4,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,69,700/- |
| వ్రతాలు | - | 1,06,400/- |
| వాహన పూజలు | - | 8,700/- |
| VIP దర్శనం | - | 4,20,000/- |
| ప్రచారశాఖ | - | 20,000/- |
| పాతగుట్ట | - | 29,710/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,72,000/- |
| యాదఋషి నిలయం | - | 94,570/- |
| సువర్ణ పుష్పార్చన | - | 72,516/- |
| శివాలయం | - | 6,000/- |
| శాశ్వత పూజలు. | - | 50,000/- |
| పుష్కరిణి | - | 1050/- |
| ప్రసాదవిక్రయం | - | 12,34,590/- |
| లాకర్స్ | - | 180/- |
| అన్నదానం | - | 52,997/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 2,34,926/- |
| ఇతరములు | - | 23,65,800/- |








## 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్, ముహూర్తం ఫిక్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది. ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్-ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది.



## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' లవ్లీ మెలోడీ

టీవీ యాంకర్ టర్నడ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వేసవిలో ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, సాంగ్స్ విడుదలయ్యాయి. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రథన్ సాంగ్ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌలి సాహిత్యాన్ని అందించారు. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీగా పనిచేశారు. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్-స్క్రీన్ పై చూశాక ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో చెప్పాలి. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ గా హిట్ అవుతుందో లేదో చూడాలి. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్.


## 'అరి' నుంచి 'భగ భగ..' లిరికల్

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల Ph.D నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన జయశంకర్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ 'అరి' సినిమా నుంచి 'భగ భగ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'భగ భగ..' లిరికల్ సాంగ్ చాలా బాగుందన్న నాగ్ అశ్విన్...మూవీ టీమ్ కు తన బెస్ట్ విషెస్ అందించారు. ఈ పాటను అనూప్ రూబెన్స్ బీట్ కంపోజ్ చేయగా..వనమాలి లిరిక్స్ రాశారు. షణ్ముక ప్రియ, రోహిత్ పీవీఎన్ఎస్ ఇంటెన్స్ గా పాడారు. 'భగ భగ..' సాంగ్ ఎలా ఉందో చూస్తే - 'మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు, భగ భగ భగ భగ మండే నీలో ఏదో సెగ, అంతులేని ఏంటి దగా, మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.



## త్వరలో అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఈటీవీ విన్ లో ప్రీమియర్ కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించిందీ సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్ గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్ లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ) లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ



విన్ లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ - ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది.

పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు. అన్నారు.


## వారియర్ లుక్‌లో నేషనల్ క్రష్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విషెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. 'రేయి లోలోతుల' పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. 'రేయి లోలోతుల' పాట ఎలా ఉందో చూస్తే - 'రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



## డార్క్ షేడ్‌లో క్యూట్‌గా

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో తెలుగు ప్రేక్షకులకు బుల్లి తెర ద్వారా పరిచయం అయ్యి, ఆ తర్వాత ఉయ్యాల జంపాల సినిమాతో వెండి తెరపై అడుగు పెట్టింది. మొదటి సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకున్న అవికా గోర్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్‌గా అవికా గోర్ కొన్నాళ్ల పాటు బిజీగా ఉన్నప్పటికీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అంతే కాకుండా కొన్ని అనవసర ఎంపికల కారణంగా సినిమా ఇండస్ట్రీలో ఈమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఈమెకు ఆఫర్లు లభించడమే కష్టం అయింది. సినమా ఇండస్ట్రీపై ఆసక్తి, ఫ్యాషన్‌తో అవికా గోర్ ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. ముఖ్యంగా తన ఫిజిక్ విషయంలో ఉన్న విమర్శలను ఆమె పోగొట్టుకునే ప్రయత్నం చేసింది. చాలా మంది హీరోయిన్స్ మాదిరిగానే బరువు తగ్గడం ద్వారా మరోసారి ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కించుకుంది. రీ ఎంట్రీలోనూ అవికా కు అంతంత మాత్రమే అన్నట్లుగా ఆఫర్లు వచ్చాయి. అందరు హీరోయిన్స్ మాదిరిగానే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అవికా గోర్ సైతం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రతి సమయంలోనూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. డార్క్ షేడ్ ఔట్ ఫిట్ తో పాటు డార్క్ కలర్ లిప్ స్టిక్ కనిపించింది. అవికా క్యూట్ అందాలతో ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేసిన ఫోటోలకు మంచి డిమాండ్ ఉంటుంది. కానీ ఈ ఫోటోల్లో అవికా పెద్దగా స్కిన్ షో చేయకున్నా అందంగా కనిపించడం ద్వారా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఈమె అందంకు తగ్గట్లు ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు రాకపోవడం దారుణం అని, ముందు ముందు



అయినా ఈమెకు ఆఫర్లు రావాలని అభిమానులు సోషల్ మీడియా ద్వారా కోరుకుంటున్నారు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**